ప్రజాజ్యోతి
# వరంగల్
ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ
సోమవారం 3-11-2025 పేజీలు : 10

వరంగల్ : తెల్ల బంగారంగా రైతులు పిలుచుకునే పత్తి కొనుగోళ్లకు రాజన్న సిరిసిల్ల జిల్లాలో అధికార యంత్రాంగం సన్నద్ధమైంది. ఈసారి కేంద్ర ప్రభుత్వం పత్తి రైతులను దళారుల మోసాల నుంచి కాపాడే దిశగా కపాస్ కిసాన్ యాప్‌ను ప్రారంభించింది. జిల్లాలో రైతులకు కపాస్ కిసాన్ యాప్‌పై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించకపోవడంతో రైతులు ఇబ్బందిపడే పరిస్థితి ఏర్పడింది. గతంలో ప్రైవేట్ వ్యాపారులు రైతులకు పెట్టుబడి కోసం ముందుగానే డబ్బు అప్పుగా ఇవ్వడం, పంట చేతికి వచ్చిన తర్వాత ఇంటి వద్దనే పత్తి కొనుగోలు చేసి తీసుకువెళ్లడం, డబ్బులు సక్రమంగా ఇవ్వకపోవడమే కాకుండా తూకంలోనూ మోసాలు జరిగేవి. మద్దతు ధర రైతులు పొందలేక నష్టపోయేవారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం పత్తిని రైతులు సీసీఐ కేంద్రాలకు తీసుకువెళ్లేకంటే ముందుగానే కపాస్ యాప్‌ను డౌన్లోడ్ చేసుకొని భూమి, బ్యాంకు వివరాలు, పత్తికి సంబంధించిన వివరాలు నమోదు చేయాలి. పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్లి ముందుగా బరువు తేమ శాతం, జిన్నింగ్ మిల్ పేరు నమోదు చేయాలి. ఇందుకు ప్రతి రైతు స్మార్ట్‌ఫోన్‌ను ఆధార్ ఫోన్ నంబర్‌తో అనుసంధానం చేయాలి. ఇప్పటికే రైతులు పంట దిగుబడి లేక ఆందోళన చెందుతున్న అన్నదాతలకు స్మార్ట్‌ఫోన్లు తలనొప్పిగా మారే పరిస్థితి ఏర్పడింది. కపాస్ యాప్‌తో రైతులు తమకు అవసరమైన సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో పత్తి విక్రయించుకోవడానికి స్లాట్ బుక్ చేసుకొని వెళ్లడం ద్వారా చెల్లింపు స్థితి, ట్రాక్ చేసుకునే వీలు ఉంటుందని అధికారులు చెబుతున్నారు. అంతేకాకుండా రైతులు తమ ఇబ్బందులను అధికారుల దృష్టికి తేవడానికి టోల్ ఫ్రీనంబర్‌లను తీసుకొచ్చారు.

# 'కపాస్ కిసాన్'తో కష్టమే..




- జిల్లాలో పత్తి కొనుగోళ్లకు సన్నద్ధం - అతివృష్టితో దెబ్బతిన్న పత్తి చేలు - దిగుబడిపై అన్నదాతల దిగులు



## వరద బాధితులకు అన్ని విధాల సహకారం అందిస్తాం

నగర మేయర్ గుండు సుధారాణి

కమిషనర్ తో కలిసి వరంగల్ లోని వివిధ ప్రాంతాల్లో క్షేత్ర స్థాయిలో పర్యటన

6 లో..

# మెంథో తుఫాన్ వల్ల నష్టపోయిన పంట పొలాలను పరిశీలించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**టేకుమట్ల నవంబర్ 2 ప్రజాజ్యోతి న్యూస్**
మండలంలోని రామకృష్ణాపూర్(వి) గ్రామ చలివాగు పరిహవాహకప్రాంతంలో ఉన్న పంటపొలాలు మూడు రోజుల క్రితం వచ్చిన మెంథో తుఫాన్ వల్లమండలంలోని ద్వారకాపేట, బూర్నపల్లి,వెంకట్రావ్ పల్లి,ఎంపేడు,కుందనపల్లి, గుమ్మడివెల్లి,వెలిశాల, ఆశిరెడ్డిపల్లి, రాఘవరెడ్డి పేట,టేకుమట్ల, అంకుశంపూర్,సోమనపల్లి,సుబ్బక్కపల్లి గ్రామాలలో పూర్తిస్థాయిలో పొలాలు నేలమట్టం అయ్యాయి.ఈసందర్భంగా బిఆర్ఎస్ మండలపార్టీ నాయకులు రామకృష్ణాపూర్ (వి)గ్రామ చలి వాగు పరివాహక ప్రాంత పొలాలను పరిశీలించినారు.అవి పూర్తిస్థాయిలో నీటిలో మునిగిపోయాయి.నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారంఎకరానికి 50000 రూ.చెల్లించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఈ ప్రాంతంలో గత రెండు,మూడు సంవత్సరాలుగా వర్షాకాలంలో పంట వేస్తే చలివాగు పొంగి పంటపొలాలు మునిగిపోతున్నాయి.అలాగే వేసంగి పంట వేస్తే నీళ్లు లేక పొలాలు ఎండిపోయాయి. సరైనసమయానికి ప్రభుత్వం నీటిని చలివాగుకు విడుదల చేయలేకపోయింది.మండల వ్యవసాయ అధికారులుఇప్పటి



వరకునష్టపోయినరైతులను కలువలేదని ఇక్కడిరైతులుచెప్పున్నారు. అధికారులువెంటనే రైతుల దగ్గరకు వెళ్లి పంట పొలాలను పరిశీలించి నష్టాన్ని ప్రభుత్వానికి పంపించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు సట్ల రవిగౌడ్,మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి,మండల నాయకులు బందెల నరేష్,అచ్చే లచ్చయ్య లడే నవీన్ కుమార్, ఎండి అక్రమ్,అల్లకొండ సారయ్య,రైతులు అప్పనికొమురయ్య,కర్రే శ్రీనివాస్,గుంటుకు స్వామి,చెక్క ఓదెలు,కర్రే సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన రవీందర్‌రెడ్డి



**రాయపర్తి నవంబర్ 2 ప్రజా జ్యోతి**
వరంగల్ జిల్లా రాయపర్తిమండలం,మొరిపిరాల గ్రామానికి చెందిన పంగ స్వరూప ,గత కొద్దిరోజుల క్రితం మరణించగా,ఆదివారం వారి చిత్రపటానికిపూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి వెంట మండల ఎస్సి అధ్యక్షుడు చిర్ర మల్లయ్య,మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఉల్లెగుల నర్సయ్య ,ఐ రెడ్డి ఎల్లారెడ్డి ,చెవ్వు కాశీనాదం,పాల్వంచ కోటేశ్వరరావు గ్రామ పార్టీ అధ్యక్షుడు రాజిరెడ్డి, యూత్ నాయకుడు చెదుపాక రాజు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం మల్లికార్జున స్వామి ప్రసాదం ఝాన్సీ రెడ్డి కి అందజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సయ్య

**రాయపర్తి నవంబర్ 02, ప్రజా జ్యోతి**
ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామిని రాయపర్తి మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉల్లంగుల నరసయ్య దంపతులు శనివారం దర్శించుకున్నారు. ప్రజలంతా సుఖసంతోషాలతో, మంచి ఆరోగ్యంతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు వారు తెలిపారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం శ్రీశైలం మల్లికార్జున స్వామి ప్రసాదాన్ని తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో టిపిసిసి ఉపాధ్యక్షులు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి కి అందజేశారు. ఈ కార్యక్రమం లో మండల నాయకులు మైలారం గ్రామ పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి ఎల్లారెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చిర్ర మల్లయ్య కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం

**కాంగ్రెస్ దేశ వ్యతిరేక బుద్ధి చూపెట్టిన రేవంత్ రెడ్డి**
**రేవంత్ రెడ్డి దేశ ప్రజలకు రక్షణ దళాలకు క్షమాపణ చెప్పాలి**
**రేవంత్ వ్యాఖ్యలు ముస్లిం సంతుష్టీకరణకు పరాకాష్ట**
**బిజెపి మండల అధ్యక్షులు గుర్రపు నాగరాజుగౌడ్**

**టేకుమట్ల నవంబర్ 2 ప్రజాజ్యోతి న్యూస్**
జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా టేకుమట్ల మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజుగౌడ్ ఆధ్వర్యంలోరేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసిన భారతీయ జనతా పార్టీ.ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజు గౌడ్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు మరొక్కసారి కాంగ్రెస్ దేశ వ్యతిరేక బుద్ధిని బయటపెట్టాయన్నారు.పాకిస్తానోడు వచ్చి ముడ్డి మీద తన్నిందు అనడంతీవ్రఆక్షేపణీయం,అతనివ్యాఖ్యలని భారతీయ జనతా పార్టీతీవ్రంగాఖండిస్తుంది. రేవంత్ రెడ్డి వెంటనే దేశ ప్రజలకు దేశరక్షణ దళాలకు క్షమాపణలు చెప్పాలి.భారత రక్షణ దళాలు చేపట్టిన ఆపరేషన్ సిందూర్ లో పాకిస్థాన్ కి తీవ్ర నష్టం జరిగిన విషయం పెద్ద సంఖ్యలో టెర్రరిస్టులు హతమవడం ప్రపంచం అంతా చూసింది కాని దేశ వ్యతిరేక బుద్ధి గల కాంగ్రెస్ కి కనపడకపోవడం శోచనీయం,కాంగ్రెస్ అధిష్ఠానంతో పాటు రాష్ట్రస్థాయినాయకత్వం వరకు దేశాన్ని దేశ రక్షణ దళాలను కించపరచడంపరిపాటిగా మారింది.ముస్లిం ఓటుబ్యాంకుసం



తుష్టీకరణ కోసం ఇంతలా దిగజారడం దేశ ప్రజలు క్షమించరు.కాంగ్రెస్ దేశవ్యతిరేకఆలోచనలతో ప్రజా క్షేత్రంలోప్రజల ద్వారా ఎన్నిసార్లు తిరస్కరణకు గురైనా బుద్ధిమార్చుకోకపోవడం దురదృష్టకరం, రాబోయే రోజుల్లో కూడా ప్రజల ద్వారా తిరస్కరణకు గురవడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు దేశెట్టి గోపాల్,జిల్లా నాయకులు కూర సురేందర్ రెడ్డి, మండల నాయకులు చాటకొల్ల తిరుపతి, యువ మోర్చా మాజీ అధ్యక్షుడు పంజాల కుమార్ బీజేవైఎం నాయకుడు నూనెటి అరుణ్ కుమార్, చిట్యాల విజయ్ కుమార్,బూతు అధ్యక్షుడు కన్నూరు సాది తదితరులు పాల్గొన్నారు.


## నేటి ప్రజావాణి రద్దు

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్ జిల్లా కలెక్టరేట్ నవంబర్ 02 (ప్రజా జ్యోతి) :**
వరంగల్ జిల్లా కలెక్టరేట్ లో నేడు సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని పరిపాలన పరమైన కారణాల వల్ల రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జిల్లా వ్యాప్తంగా జరిగిన నష్టాల వివరాల సేకరణలో అధికారులు, సిబ్బంది నిమగ్నమై ఉన్నందున ప్రజావాణి ని రద్దు చేస్తున్నట్లు, జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని, కలెక్టరేట్ కు రావద్దని కలెక్టర్ కోరారు.

# అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ అధ్యక్షుడిగా పీక కిరణ్

**మహాముత్తారం,నవంబర్ 2. ప్రజాజ్యోతి**
అంబేద్కర్ భవన నిర్మాణ సాధన కమిటీ అధ్యక్షులుగా పీక కిరణ్ ను ఎన్నుకున్నట్లు అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు రామగిరి రాజు తెలిపారు.ఆదివారం అన్ని కుల సంఘాలు,మరియు రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు సమావేశం ఏర్పాటు చేశారు.సమావేశానికి ముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు.ఈసమావేశంలో పలు కీలక అంశాలు చర్చించారు. మండల కేంద్రంలో డా,అంబేద్కర్ భవనానికి భూమి మరియు భవన సముదాయనికి నిధులు మంజూరుకై ప్రభుత్వంపై ఒత్తడి తెచ్చి సాధించుకోవాలని



ఏకగ్రీవ తీర్మానం చేశారు.కమిటీ అధ్యక్షులుగా పీక కిరణ్, ముఖ్య సలహాదారులుగా అజ్మీర పూల్ సింగ్ నాయక్, కందుగుల రాజన్న ఉపాధ్యక్షులుగా ముకులోత్ శ్రీనివాస్, రెవెల్లి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి గా లింగమళ్ళ సదవలి రావ్,అధికార ప్రతినిధిగా రామగిరి రాజు, కార్యదర్శులుగా రామిళ్ళ సురేష్ జంగిడి శ్రీనివాస్ కోశాధికారిగా లింగమళ్ళ శంకర్,ప్రచార కార్యదర్శిగా పంగ సురేందర్ కమిటీ సభ్యులుగా వేల్పుల రావణ్,చాట్ల అంజిబాబు, పోడెం దామోదర్ పుట్టల పోచయ్యలను ఎన్నుకున్నారు.

# చిన్నారి లాస్య యాదవ్ ను ఆశీర్వదించిన శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి,నవంబర్ 02,ప్రజా జ్యోతి**



వరంగల్ జిల్లా రాయపర్తి మండలం గట్టికల్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు పనికరా విజయ్ కుమార్ యాదవ్ కూతురు లాస్య యాదవ్ నూతన వస్త్ర ఫల పుష్పలంకరణ కార్యక్రమంలో అది వారం పాల్గొని చిన్నారినిఆశీర్వదించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ ఎనగందుల యాకనారాయణ, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, లేతకుల రంగా రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధులు గజావెల్లి ప్రసాద్, కోలా సంపత్, మండల పార్టీ నాయకులు పోగులకొండ వేణు, సంకినేని ఎల్లస్వామి, ఉబ్బని సింహాద్రి, దాసరి శ్రీనివాస్, చందు లక్ష్మణ్,స్థానిక నాయకులు అయిన మాజీ సర్పంచ్ చిన్నల వనజ లక్ష్మీ నారాయణ, గ్రామపార్టీ అధ్యక్షులు చిన్నల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తి గీతాల ఆడియో ఆవిష్కరణ

**శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర భక్తి గీతాల ఆడియో ఆవిష్కరణ**

**యువత అన్ని రంగాల్లో రాణించాలి: సిఐ కరుణాకర్ రావు**

**రేగొండ ప్రజాజ్యోతి నవంబర్ 02**
శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి వారి జాతర సందర్భంగా రూపొందించిన భక్తి గీతాల ఆడియో ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది.గణపురం సిఐ (%జ×%) కరుణాకర్ రావు ముఖ్య అతిథిగా హాజరై తన చేతుల మీదుగా ఈ ఆడియోను ఆవిష్కరించారు.తిరుమలగిరి గ్రామస్తుడైన వడాల శ్రీనివాస్ రెడ్డి ఈ భక్తి గీతాలను రచించి,స్వయంగా గానం ఆలపించడం విశేషం.వడాల బ్రదర్స్ ఆధ్వర్యంలో మొత్తం రెండు భక్తి గీతాలను స్వామివారికి సమర్పించారు.బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర ప్రాంగణంలో,స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఈ ఆడియో ఆవిష్కరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సీఐ కరుణాకర్ మాట్లాడుతూ,యువకులు ఏదో ఒక కలను (నైపుణ్యాన్ని) కలిగి ఉండాలని,యువత అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. భక్తి గీతాలను ఆలపించిన వడాల శ్రీనివాస్ రెడ్డికి మంచి భవిష్యత్తు ఉందని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై కె. రాజేష్, బుగులోని జాతర చైర్మన్ గంగుల



రమణారెడ్డి,తిరుమలగిరి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మల విజేందర్,యాత్ర మాజీ చైర్మన్లు కట్ల మధుసూదన్ రెడ్డి,రొంటాల వెంకటస్వామి,తిరుమలగిరి మాజీ ఉపసర్పంచ్ సుంకరి మనోహర్,ఆలయ అర్చకులు కూర్మాచలం వెంకటేశ్వర్లు, కాంట్రాక్టర్ లక్కం రాములు,రొంటాల రఘుపతి,సుంకరి శ్రీధర్,సిరంగి కిరణ్,గంగాధరి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో నిరసన

**చిట్యాల (ప్రజాజ్యోతి) నవంబర్ 2**
జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అణుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ ఆదివారం మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ భారత సైన్యం దేశానికి అంకితభావంతో సేవలందిస్తుందని సైనికులు సరిహద్దుల వద్ద తమ ప్రాణాలను త్యాగం చేసి దేశాన్ని కాపాడుతున్నారని పేర్కొన్నారు సైనిక ఆపరేషన్లను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం అత్యంత దురదృష్టకరమైనదని దేశ గౌరవం జవాన్ల త్యాగాల పట్ల గౌరవం చూపడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు ముఖ్యమంత్రి పదవిలో ఉన్న రేవంత్ రెడ్డి సైనికుల మనోధైర్యాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడడం పట్ల తీవ్రంగా ఖండించారు. "జై జవాన్ జై భారత్"రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ భారత్ మాతాకీ జై నినాదాలతో మార్మోగించారు. ఈ



కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు యువమోర్చా కార్యకర్తలు మహిళ మోర్చ సభ్యులు గ్రామ నాయకులు మండల ప్రధాన కార్యదర్శి మైదం శ్రీకాంత్ బిజెపి సీనియర్ నాయకులు గజనాల రవీందర్ సురేష్ మొగిలి సదానందం శ్రీనివాస్ సంపత్ రాజు తిరుపతి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

# హిందూ ముస్లిం ఐక్యతను కాంక్షిస్తూ చలో హైదరాబాద్

**8, 9 తేదీల్లో ఎల్బీనగర్ లో జరిగే జైహో జాతీయ సమ్మేళనానికి తరలిరావాలని ప్రజలకు జైభారత్ పిలుపు**



**కొడకండ్ల, నవంబర్ 02 (ప్రజాజ్యోతి) :**
హిందూ ముస్లిం ఐక్యతను కాంక్షిస్తూ హైదరాబాదులోని ఎల్బీనగర్ లో జరిగే జైహో మూడవ జాతీయ సమ్మేళనానికి తరలిరావాలని పిలుపునిస్తూ కొడకండ్ల మండల కేంద్రంలో జై భారత్ ఎస్టి పోరాట వేదిక రాష్ట్ర కన్వీనర్ భూక్య శ్రీను నాయక్ , తెలంగాణ ఉద్యమకారుడు మాజీ మండల కో ఆప్షన్ నెంబర్ ఎండి నసిరుద్దీన్ ఆధ్వర్యంలో ఈనెల 8 తేదీన జరిగే హిందూ ముస్లిం సమైక్యత ప్రదర్శన, 8,9 జరిగే జైహెూ జాతీయ సమ్మేళనం కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జై భారత్ జాతీయ ఉపాధ్యక్షుడు గుండు వెంకన్న మాట్లాడుతూ నేడు మతోన్మాదం విలయతాండవం చేస్తుందని, అన్ని రకాల మతోన్మాదాలను తుదముట్టిస్తూ హిందూ, ముస్లిం ఐక్యతను సాధించడమే లక్ష్యంగా ఈ జాతీయ సమ్మేళనం జరుగుతుందని అన్నారు. గాంధీ, గఫార్ ఖాన్ లు చూపిన బాటలో పయనించాలని పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద చెప్పినట్టు వేదాంత మేధస్సు ఇస్లాం శరీరంతో కూడిన మహెూజ్వల భారతదేశాన్ని చూడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎండి అజార్, ఎండి అజార్ అలీ, కుమార్ స్వామి,తదితరులు పాల్గొన్నారు.

# కొత్త తండా రోడ్డుకు తాత్కాలిక మరమ్మతు పనులను చేపట్టిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి నవంబర్ 2 ప్రజా జ్యోతి**
వరంగల్ జిల్లా రాయపర్తి మండలం గట్టికల్ గ్రామం కొత్త తండా కు పోయే దారిలో ఇటీవల వచ్చిన మోథా తుఫాన్ ప్రభావం వలన రోడ్డు ధ్వంసం కాగఆదివారం స్థానిక నాయకులు, తండా వాసుల వినతి మేరకు తక్షణమే స్పందించి ఫౌండేషన్' ఆధ్వర్యంలో మొరం పోయించి రోడ్డుపనులనుప్రారంభించినఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఎనగందుల యాకనారాయణ, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, లేతకుల రంగా రెడ్డి ఫౌండేషన్ ప్రతినిధులు గజావెల్లి ప్రసాద్, కోలా సంపత్, మండల పార్టీ నాయకులు పోగులకొండ వేణు, సంకినేని ఎల్లస్వామి, ఉబ్బని సింహాద్రి, దాసరి శ్రీనివాస్, చందు లక్ష్మన్,స్థానిక నాయకులు అయిన మాజీ సర్పంచ్ చిన్నల వనజ లక్ష్మి నారాయణ గ్రామపార్టీ అధ్యక్షులు చిన్నల శ్రీనివాస్,పాల్గొన్నారు.

# కాళేశ్వరంలో కార్తీక శోభ

**కాళేశ్వర ముక్తేశ్వర స్వామికి గోదావరి జలాలతో అభిషేకం**



**కాళేశ్వరం, నవంబర్ 2, ప్రజాజ్యోతి**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం లో శ్రీ కాళేశ్వర ముక్తేశ్వరఆలయం లో కార్తీక శోభ సంతరించుకుంది. కార్తీక మాసం పంచరత్నాలలో భాగంగా ఆదివారం రెండవ రోజున ద్వాదశి ని పురస్కరించుకొని ఆలయ అర్చకులు మేళతాళాలతో గోదావరి నది నుండి జలాలను తీసుకొచ్చి శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామికి ప్రత్యేక అభిషేకం పూజలు నిర్వహించారు.ఆదివారం సెలవు దినం కావడంతో ఉదయం నుండే పలు ప్రాంతాల నుండి భక్తులు కాళేశ్వరం చేరుకొని గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామికి అభిషేకం, శుభానంద దేవి ఆలయంలో అర్చనలు , ఆలయ ఆవరణలో ఉన్న ఉసిరి చెట్టు కింద కార్తిక జ్యోతులను వెలిగించి కార్తీక పురాణాన్ని పఠనం చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఆలయ అధికారులు తగు జాగ్రత్తలు తీసుకున్నారు.ఆదివారం నాడు ఆలయంలో పూజా టికెట్లు, లడ్డు ప్రసాదలపై 3లక్షల 56వేల రూపాయల ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

# కార్తీక దీపోత్సవానికి నూనె క్యాన్ల వితరణ

**గణపురం ప్రజాజ్యోతి నవంబర్02**



ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో నవంబర్ 5వ తేదీన నిర్వహించే కార్తీక దీపోత్సవానికి జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని వంద పడకల ఆసుపత్రి శానిటేషన్ సూపర్వైజర్ జీడి రాజుకుమార్ సంధ్య దంపతులు, తెలంగాణ డయాగ్నొస్టిక్స్ లోని రేడియోగ్రాఫర్ జాన్ మనీషా ఆదివారం నూనె క్యాన్లను అందజేశారు.ఈ సందర్భంగా వారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయానికి నూనె క్యాన్లను అందజేసిన వారికి కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

# గణపురం పోలీస్ స్టేషన్ ప్రహరీ గోడ షాపింగ్ కాంప్లెక్స్‌కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్

**గణపురం ప్రజాజ్యోతి నవంబర్02**

భూపాలపల్లి నియోజకవర్గం గణపురం పోలీస్ స్టేషన్ ప్రహరీ గోడ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే లతో కలిసి భూమిపూజ శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ ప్రజలు, అధికారులు అందరి సహకారంతోనే భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమన్నారు. అదేవిధంగా, గాంధీనగర్ నుండి జంగాలపల్లి వరకు రోడ్డు నిర్మాణ పనులకు రూ.20 కోట్ల నిధులు, హనుమాన్ కట్ట నుండి కొత్తపల్లి వరకు రూ.18 కోట్ల నిధులతో సీడీఎఫ్ నిధులతో పాటు కేంద్ర నిధులతో మండల కేంద్రాన్ని టూరిజం హబ్ గా అభివృద్ధి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కోటగుళ్ళు, రెడ్డిగుళ్లను అభివృద్ధి చేస్తున్నామన్నారు. త్వరలోనే కాటేజిలతో పాటు బోటింగ్ ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.పోలీస్ స్టేషన్ ఆవరణలో 2 ఎకరాల స్థలం




ఉందని అందులో పోలీసుల కొత్త క్వార్టర్స్ నిర్మించేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, గణపురం సర్కిల్ సీఐ కరుణాకర్ రావు, గణపురం ఎస్సై అశోక్,ట్రైని ఎస్సై అమూల్య వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# కోట గుళ్ళు కార్తీక దీపోత్సవానికి ఆలయ నిర్వాహకులకు ఆహ్వానం

**గణపురం ప్రజాజ్యోతి నవంబర్02**

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ఈనెల 5 న బుధవారం సాయంత్రం కార్తీకమాస ఉత్సవాల్లో భాగంగా ఆలయ ప్రాంగణంలో నిర్వహించే కార్తీక దీపోత్సవానికి కోటగుళ్ళ ఆలయ నిర్వహకులు పరకాల లలిత లలిత నర్సింగ్ హోమ్ నిర్వాహకులు, రంగారెడ్డి జిల్లా డిఎంహెచ్ఓ డాక్టర్ లలితాదేవి రాజేశ్వరప్రసాద్ దంపతులను కోట గుళ్ళు గోశాల నిర్వాహకులు డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ సుమతి దంపతులను కోటగుళ్ల పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు మామిండ్ల మల్లికార్జున్ ఆధ్వర్యంలో ఆదివారం ఆహ్వానించింది. గత 13 సంవత్సరాలుగా ఆలయంలో నిర్వహించే దీపోత్సవానికి డాక్టర్ దంపతులు తమ సహాయ సహకారాలు అందజేస్తున్నారు. 21 వేల దీపాలతో నిర్వహించే దీపోత్సవానికి హాజరుకావాలని కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ



ఆహ్వానించింది. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు అందజేశారు.

# నవంబర్ 9న జిఎంపిఎస్ జిల్లా మహాసభను జయప్రదం చేయాలి

**గొల్లకురుమల ఐక్యతే సమస్యల పరిష్కారానికి మార్గం**

**జిఎంపీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బొల్లం అశోక్**




**నల్లబెల్లి/ నవంబర్ 2 (ప్రజాజ్యోతి):**

గొర్రెలు, మేకల పెంపకందార్ల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలని తెలంగాణ గొర్రెలు మేకల పెంపకందార్ల సంఘం (జిఎంపిఎస్) రాష్ట్ర సహాయ కార్యదర్శి బొల్లం అశోక్ పిలుపునిచ్చారు. నవంబర్ 9న నర్సంపేట పట్టణంలోని పద్మశాలి ఫంక్షన్ హాల్లో జరగనున్న జిఎంపిఎస్ వరంగల్ జిల్లా మూడో మహాసభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఆదివారం నల్లబెల్లి మండల కేంద్రంలో నిర్వహించిన జిఎంపిఎస్ జిల్లా మహాసభల కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.గొల్లకురుమల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల్లో గొల్లకురుమలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వృత్తిరీత్యా గొల్లకురుమలు మూగజీవాల మేపుటకు వెళ్ళినప్పుడు విషపురుగుల ప్రభావంతో ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.చనిపోయిన కాపరుల కుటుంబాలకు పది లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.వైద్య సేవలు ఉద్యోగాలు అవసరం ఖాళీగా ఉన్న వెటర్నరీ పోస్టులను భర్తీ చేయాలని, మూగజీవాలకు ఎల్లవేళలా వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గొర్రెల పెంపకందారుల సహకార సంఘాల ఎన్నికలు వెంటనే నిర్వహించాలని, ప్రతి గ్రామంలో కమ్యూనిటీ హాల్లు నిర్మాణానికి నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ అంశాలతో పాటు ఇతర సమస్యలను మహాసభలో చర్చించి భవిష్యత్తు పోరాట కార్యాచరణను నిర్ణయిస్తామని తెలిపారు.జిల్లా కార్యదర్శి పరికి మధుకర్, జిల్లా సహాయ కార్యదర్శి మైల రాజు, జిల్లా కమిటీ సభ్యులు బోయిని నాగరాజు, మండల నాయకులు బత్తిని మల్లయ్య, కొమ్ము రాజు, కోల లింగన్న, మామిళ్ల ఐలయ్య, కుండె సారయ్య, కుండె రాజు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలి-వెన్నంపల్లి పాపయ్య

**రేగొండ ప్రజాజ్యోతి నంబర్ 02**



రేగొండ మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు బండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో జాతీయ రహదారిపై ధర్నా రాస్తారోకో నిర్వహించి సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయడానికి బిజెపి శ్రేణులు విఫల యత్నం చేయగా పోలీసులు వారిని అడ్డుకున్నారు.ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపయ్య హాజరై మాట్లాడుతూ నిన్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా ఆపరేషన్ సింధూరం ఉద్దేశించి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను పాపయ్య తప్పుపట్టారు.ఆయన మాటలు సైన్యాన్ని దేశాన్ని అవమానించేలా ఉన్నాయని తక్షణమే దేశానికి సైన్యానికి రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.లేని పక్షాన పెద్ద ఎత్తున భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు తెలియజేస్తామని హెచ్చరిస్తున్నాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు దాసరి తిరుపతిరెడ్డి,కిషన్ మోర్చా అధ్యక్షులు పొల్సాని తిరుపతిరావు,బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సయ్యద్ గాలిఫ్,జిల్లా నాయకులు కాంతల నారాయణరెడ్డి ,ఓబీసీ మోర్చా జిల్లా నాయకులు జగ్గన్న,మండల ప్రధాన కార్యదర్శి దయ్యాల కిరణ్,మండల ఉపాధ్యక్షులు ఎల్లావుల రాజు,సర్వ్ కుమార్ మండల నాయకుడు సాధు దేవేందర్,శ్రీనివాస్ గౌడ్,సత్యం గౌడ్,బీజేవైఎం నాయకులు దేశ్మీ రాజు శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నిశ్చితార్థ వేడుకకు హాజరై కాబోయే వధువరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ మండల నాయకులు

**గణపురం ప్రజాజ్యోతి నవంబర్02**



గుర్రంపేట గ్రామంలో గణపురం మండల బిఆర్ఎస్ యూత్ నాయకుడు మార్క సాయి గౌడ్- దీప్తిల నిశ్చితార్థ వేడుకకు హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించిన గణపురం మండల బిఆర్ఎస్ నాయకులు ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, మండల అధ్యక్షులు మోతె కరుణాకర్ రెడ్డి,జిల్లా యూత్ నాయకులు గాజర్ల చింటూ గౌడ్, నగరంపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు ఈడబోయిన సంతోష్, యూత్ నాయకులు, ఇమ్రాన్, వాజిత్,చక్రి,అభి, నిఖిల్, హాఫీజ్ మరియు తదితరులు పాల్గొన్నారు..

# దీపోత్సవానికి చక్రవర్తి హాస్పిటల్స్ నూనె క్యాన్ల వితరణ

**గణపురం ప్రజాజ్యోతి నవంబర్02**



కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో కార్తీకమాస ఉత్సవాలను పురస్కరించుకొని ఈనెల 5 బుధవారం సాయంత్రం నిర్వహించే దీపోత్సవానికి హనుమకొండ చక్రవర్తి హాస్పిటల్స్ నిర్వాహకులు నూనె క్యాన్లను అందజేశారు. కార్తీకదీపోత్సవానికి నూనె క్యాన్లను అందజేసిన చక్రవర్తి హాస్పిటల్స్ యాజమాన్యానికి కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

# ప్రధమ వర్ధంతికి హాజరైన పరామర్శించిన భూపాలపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భువన సుందర్

**గణపురం ప్రజాజ్యోతి నవంబర్02**



గణపురం మండలం గాంధీనగర్ గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పోతరాజు సురేష్ తండ్రి కీర్తిశేషులు శ్రీ పోతరాజు సాంబయ్య ప్రధమ వర్ధంతికి కార్యక్రమానికి హాజరైన భూపాలపల్లి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంపటి భువన సుందర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు మాదం శరత్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కప్పల సంతోష్, గుడ్డేటి సురేష్, మరుపట్ల సది, పెండ్యాల సది,బియ్యాల మాధవ్ రావు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు

# పంట నష్టపోయిన రైతును ప్రభుత్వం ఆదుకుంటుంది : ఎమ్మెల్యే జీఎస్సార్



**టేకుమట్ల నవంబర్ 2 ప్రజాజ్యోతి న్యూస్**
మొంథో తుఫాన్ కారణంగా పంట నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుఅన్నారు.ఆదివారంటేకుమట్లమండలంలోని గుమ్మడివెల్లి గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే.రెండు రోజుల క్రితం మెంథో తుఫాను ప్రభావంతో వరి,పత్తి,మిరప తదితర పంటలు తీవ్రంగాదెబ్బతిన్నాయి.రైతులపంటపొలాల ను సందర్శించి నష్టాన్ని ప్రత్యక్షంగా పరిశీలించినారు.రైతులు అనేక కష్టాలు పడి పండించుకున్న పంట ఒక్క రాత్రిలో తుఫాన్ వల్ల నాశనం అయింది. రైతుల చెమట చుక్కల విలువ తెలిసిన ప్రభుత్వంమనది.తుఫాన్ తో నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుంది. ఎవరూ నిరాశ చెందాల్సిన అవసరం లేదు,అని అన్నారు. రైతులకు ధైర్యం చెబుతూ,సమగ్ర పంట నష్టం సర్వే చేయాలని వ్యవసాయఅధికారులనుకోరారు.త్వరితగతిన పంట నష్టం అంచనా వేసి ప్రభుత్వంవద్దకు నివేదిక పంపి నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.తుఫాన్ ప్రభావిత రైతులతో ఎమ్మెల్యే ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలు విన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బాటలో ఉందని,రైతు కష్టానికి అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్,మాజీ జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి,కత్తి సంపత్,కృష్ణారెడ్డి, బండశ్రీకాంత్,సదానందం,కూర రాజిరెడ్డి, శాస్త్రాల కిరణ్,వీరేశం,గట్టయ్య, కొమురయ్య,సంగి రవి, మొగిలి,కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన ప్రతి రైతును అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి అంచనా నివేదికలు తయారు చేయాలి

### జిల్లా వ్యవసాయ శాఖ అధికారి : అంబికా సోనీ

**జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 02 (ప్రజాజ్యోతి) :**
నష్టపోయిన ప్రతి రైతును అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి అంచనా నివేదికలు తయారు చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంబికా సోనీ అన్నారు. మొంథా తుఫాన్ తాకిడికి గురై నష్టపోయిన రైతుల క్షేత్రాలను వ్యవసాయ శాఖ అధికారులు ఆదివారం జిల్లా వ్యాప్తంగా పలు రైతు క్షేత్రాలను పర్యటించారు. ఈసారి పంట నష్టం వివరాల నమోదు కొరకు కొత్తగా ప్రవేశపెట్టిన యాప్ ద్వారా పంట నష్టం వివరాలు రైతు వారీగా సేకరిస్తున్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో తుఫాను తాకిడికి రైతులు వరి, పత్తి పంట నష్టపోయినందున దానికి సంబంధించిన వివరాలను ప్రభుత్వ ఆదేశాల ప్రకారం క్షేత్రస్థాయిలో పర్యటించి నమోదు చేస్తున్నారు. జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని జిల్లాలోని దేవరుప్పల మండలంలోని రామచంద్రపురం గ్రామానికి చెందిన దారపు మధు, దారపు కుమార్ కి చెందిన 6 ఎకరాల పత్తి పంటను పరిశీలించారు. పాలకుర్తి మండలంలోని లక్ష్మీనారాయణ పురం గ్రామం, గూడూరు గ్రామాలను, జాఫర్‌గఢ్ మండలంలోని తిడుగు గ్రామంలో భారీ వర్షం, నీటి ప్రవాహం కారణంగా పూర్తిగా



కొట్టుకుపోయిన పంటను ఎండబెట్టడానికి ఉంచిన రైతు కడారి సమ్మయ్యతో, పంట నష్టం గురించి పత్రికల్లో ప్రచురించబడిన సాగరం గ్రామానికి చెందిన రైతు తీగల శ్రీనివాస్‌తో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అంబికా సోనీ మాట్లాడుతూ ప్రతి ఒక్క నష్టపోయిన రైతును కూడా అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి అంచనా నివేదికలు తయారు చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు.

# వరద బాధితులకు అన్ని విధాల సహకారం అందిస్తాం

### నగర మేయర్ గుండు సుధారాణి

**కమిషనర్ తో కలిసి వరంగల్ లోని వివిధ ప్రాంతాల్లో క్షేత్ర స్థాయిలో పర్యటన**



**వరంగల్ సిటీ, నవంబర్02 (ప్రజాజ్యోతి):**
వరద ప్రభావిత బాధితులకు అన్ని విధాల సహకారం అందిస్తామని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. ఆదివారం వరంగల్ పరిధిలో వరద ప్రభావానికి గురైన ఎన్టీఆర్ కాలనీ, రామన్నపేట, సంతోషిమాత కాలనీ ఫేజ్ 1, 2, గంగ పుత్ర కాలనీ ప్రాంతాలలో పాటు డిఆర్ నగర్, ఎస్ఆర్ఆర్ తోట ప్రాంతాలలో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి క్షేత్రస్థాయిలో సందర్శించి సమర్థవంతంగా చేపట్టుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వరదల వల్ల నష్టపోయిన గృహాలను గుర్తించి సంబంధిత సమాచారాన్ని నమోదు చేయడం జరుగుతుందని, భారీ వర్షాల వల్ల ఏర్పడిన బురదతో పాటు చెత్త చెదారం తొలగింపు ప్రక్రియ జరుగుతున్న విధానాన్ని పరిశీలించిన మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశం మేరకు కొనసాగుతున్న అసెస్మెంట్ ను మేయర్ కమిషనర్ ఇరువురు పరిశీలించారు. వార్డు ఆఫీసర్లు రెవెన్యూ సిబ్బంది జరిగిన నష్టాన్ని క్షేత్రస్థాయిలో సందర్శించి అంచనా వేసి వాస్తవ సమాచారాన్ని అందజేయాలని వరంగల్ ప్రాంతంలో 5, హన్మకొండ ప్రాంతంలో 6 జేసీబీ లు, ట్రాక్టర్ ల సహాయంతో వరద వల్ల ఏర్పడిన బురదను తొలగించడం జరుగుతుందని అన్నారు. హన్మకొండ ప్రాంతంలోని ప్రగతి నగర్, వివేక నగర్ కాలనీ ప్రాంతాల్లో పర్యటించిన మేయర్ వరద ముంపుకు గురైన ప్రాంతాలలో క్షేత్ర స్థాయిలో పర్యటించి మాట్లాడుతూ వరద ప్రభావంతో ఏర్పడ్డ బురద వ్యర్థాలను తొలగించడానికి యంత్రాలను వినియోగించి ట్రాక్టర్ ల ద్వారా చెత్తను తొలగిస్తున్నామని ఈ సందర్భంగా మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఎం హెచ్ ఓ డా.రాజేష్, సానిటరీ సూపర్ వైజర్ లు గోల్కొండ శ్రీను, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## బీద మహిళకు నిత్యావసర సరుకుల పంపిణీ

**వరంగల్ సిటీ, నవంబర్ 02(ప్రజాజ్యోతి):**




సనాతన హిందూ సేవా సమితి ఆధ్వర్యంలో తమ 125 సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఓ బీద వితంతు మహిళకు నిత్యవసర సరుకులను అందజేశారు. రంగశాయిపేట ప్రాంతానికి చెందిన మునుకుంట్ల సమ్మయ్య అనారోగ్య సమస్యలతో బాధపడుతూ నెల రోజుల క్రితం మృతి చెందాడు. అతనికి భార్య విజయ ఇద్దరు కుమారులు ఉన్నారు. భర్త మృతి చెందడంతో విజయ ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతూ, ఉండేందుకు నివాసం లేక ముకుందా అపార్ట్మెంట్ సమీపంలో ఓ చిన్న గుడిసె వేసుకొని అందులో జీవిస్తుంది. ఇటీవల కురిసిన భారీ వర్షానికి గుడిసెలో ఉన్న నిత్యవసర వస్తువులు తడిసిపోయాయి. విజయ పరిస్థితి తెలుసుకున్న సనాతన హిందూ సేవాసమితి సభ్యులు రెండు నెలలకు సరిపడే నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా సేవా సమితి వ్యవస్థాపకుడు నగేష్ మాట్లాడుతూ సనాతన హిందూ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకు సహకరిస్తున్న సభ్యులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సనాతన హిందూ సేవాసమితి వ్యవస్థాపకుడు తాళ్లపల్లి నగేష్, అధ్యక్షుడు మిట్టపెల్లి వేణు, గ్రూపు సభ్యులు గంగిడి ధర్మారెడ్డి, మెరుగు కర్ణాకర్, కందికొండ మోహన్, స్థానికుడు మునుకుంట్ల యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## హరీష్ రావును పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి

**వరంగల్ సిటీ, నవంబర్ 02(ప్రజాజ్యోతి):**



ఇటీవల మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు తండ్రి సత్యనారాయణ రావు మృతి చెందడం జరిగింది. ఆదివారం మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు హైదరాబాదులోని హరీష్ రావు నివాసానికి వెళ్లి సత్యనారాయణ రావు గారి మృతి పట్ల సంతాపం తెలిపి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. హరీష్ రావుకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.

## తుఫాన్ ప్రభావంతో నేల వాలిన వరి పంట. ఆదుకోవాలంటున్న.. అన్నదాత!

**ఖానాపూర్ 02 (ప్రజాజ్యోతి)**
ఖానాపూర్ మండల వ్యాప్తంగా ఇటీవల మొంథా తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు వందల ఎకరాల్లో వరి పంటలు నేల వాలాయి. మండలంలోని అశోక్ నగర్, ఖానాపూర్, బుధరావుపేట, మంగళ వారి పేట, ధర్మ రావు పేట, మనుబోతుల గడ్డ, కొత్తూరు మొదలగు గ్రామాలలో వరి పంటలు వర్షానికి దెబ్బతిన్నాయి. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు, ప్రకృతి వైపరీత్యంతో నేలపాలవడంతో రైతుల కంట కన్నీరు తెప్పించింది. పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. దీనికి సంబంధించి క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారులు పంట నష్టం అంచనా వేసి కార్యచరణ రూపొందించాలని ఆదేశాలు జారీ అయ్యాయి. గత ప్రభుత్వంలో పంట నష్టం ఇప్పించుటలో వ్యవసాయ విస్తరణ అధికారులు అలసత్వం వహించారని, భూమిలేని రైతులకు పెద్ద మొత్తంలో పంట నష్టం ఇప్పించారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేసిన ఘటనలు ఉన్నాయి. ఇప్పటికైనా వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పంట నష్టం అంచనా వేసి, ఆర్థికంగా సతమతమవుతున్న తమకు ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం ఇప్పించాల్సిందిగా రైతులు కోరుతున్నారు.



# నిశ్చితార్థ కార్యక్రమంలో పాల్గొని కాబోయే వధూవరులకు ఆశీర్వదించిన శ్రీనివాస్ రెడ్డి



రాయపర్తి , నవంబర్ 2 ప్రజా జ్యోతి
వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోబీఆర్ఎస్ పార్టీ నాయకులు ఏం డి. యూసుఫ్ కూతురు ఎంగేజ్మెంట్ కార్యక్రమంలో ఆదివారం పాల్గొని కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు నిశ్చితార్థ కార్యక్రమంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ ఎనగందుల యాకనారాయణ, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, లేతకుల రంగా రెడ్డి,ఫౌండేషన్ ప్రతినిధులు గజావెల్లి ప్రసాద్, కోలా సంపత్,మాజీ సర్పంచ్ గారే నర్సయ్య బి ఆర్ ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్, మండల పార్టీ నాయకులు అక్బర్ ,పోగులకొండ వేణు, బల్లెం యాదగిరి, సంకినేని ఎల్లస్వామి, ఉబ్బని సింహాద్రి, పెద్దగోని జీవన్, చందు లక్ష్మన్,ఐత జంపి, గారే నరేష్, గుండె రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# హలో మాల చలో ఢిల్లీ రాజ్యాంగ హక్కుల సాధన కరపత్రిక ఆవిష్కరణ

**జ్ఞాన యుద్ధంలో రాజకీయాలను గెలవలేని మనువాదుల కోరల నుండి రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది**

**జాతీయ మాల మహానాడు కార్యదర్శి : ఆశోద భాస్కర్**

**కొడకండ్ల, నవంబర్ 02 (ప్రజాజ్యోతి) :**
జ్ఞాన యుద్ధంలో రాజకీయాలను గెలవలేని మనువాదుల కోరల నుండి రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని జాతీయ మాల మహానాడు కార్యదర్శి ఆశోద భాస్కర్ అన్నారు. శనివారం కొడకండ్ల మండల కేంద్రంలోని మాల కమ్యూనిటీ హాల్లో మాల మహానాడు కొడకండ్ల మండల అధ్యక్షుడు జవ్వాజి ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన జాతీయ మాల మహానాడు కార్యదర్శి యశోద భాస్కర్ మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగించేలా మతోన్మాద సంస్థల మనువాద, ఎజెండాకు జెండాగా పనిచేస్తున్న కేంద్ర పాలకులు, తమకు అనుకూలంగా రాజ్యాంగాన్ని మార్చుకోవాలని లక్ష్యంతో భారత రాజ్యాంగం పై వివిధ రూపాల్లో దాడి చేస్తున్నారని, మనోధర్మ పాలన ద్వారా అసమానత,వివక్షత, హింస, దోపిడి, పీడన, అనచీవేతలను పునరుద్ధించాలంటే సమానతను చాటే రాజ్యాంగాన్ని సనాతనం పేరుతో మార్చాలని కుట్రలకు పాల్పడుతున్నారని, దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయి పై సనాతనం పేరుతో లాయర్ షూ విసిరేయాలని ప్రయత్నించాడని, ఈ ఘటన మరువక ముందే హర్యానా ఐపీఎస్ ఆఫీసర్ పురన్ ను కులం పేరుతో వేధించి తన మరణానికి కారణమైనారని, అలాంటి వారిని శిక్షించాలని అన్నారు. జ్ఞాన యుద్ధంలో రాజకీయాలను గెలవలేని మనువాదుల కోరల నుండి రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని అన్నారు. పార్లమెంటుకు అంబేద్కర్ పేరు పెట్టాలని, జాతీయస్థాయిలో మాల, మహార్, అనుబంధ కులాల సర్వోముఖ అభివృద్ధి కోసం



ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని, శాస్త్రీయమైన లెక్కలు లేకుండా చేసిన ఎస్సీ వర్గీకరణ రోస్టర్ జీవో నెంబర్ 99 జీవో నెంబర్ 20 రాజ్యాంగ వ్యతిరేకం తక్షణమే పురన్ సమీక్షించాలని, ప్రైవేటు రంగంలో రిజర్వేషన్ల చట్టం తీసుకురావాలని, ఎస్సీ రిజర్వేషన్ శాతాన్ని 15 నుండి 20 శాతానికి పెంచాలని, దళితులపై దాడులను అరికట్టి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, బ్యాగరి కాటికాపర్లకు జాతీయస్థాయిలో తగిన గుర్తింపుతో పాటు కేంద్ర ప్రభుత్వం గౌరవ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జి ఎనమాల రాకేష్, జక్కుల ప్రభాకర్, కురిమిళ్ళ సంజీవరావు, రాంపల్లి శ్రీనివాస్, ఎషమల్ల దేవయ్య, జవ్వాజి జ్ఞానానందం, గాజుల రాములు, జవ్వాజి ప్రేమ్ సాగర్, జవ్వాజి దేవదానం, బత్తుల వెంకన్న, జవ్వాజి శ్రావణ్, కట్ట నరసింహ, గొల్లపెల్లి రవీందర్, సునీల్, ప్రకాశ్, సుధాకర్, గొల్లపెల్లి దేవేందర్ , నూనె ప్రవీణ్, బూర్గుల సోమయ్య, పులి సుధాకర్, జక్కుల దయాకర్. మొకిరాల వెంకన్న, గంట భాస్కర్, ఏషమల్ల సోమయ్య,తదితరులు పాల్గొన్నారు.

# దెబ్బతిన్న పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ



రాయపర్తి నవంబర్ 2 ప్రజా జ్యోతి
వరంగల్ జిల్లా రాయిపర్తి మండలం లో గత నెల అక్టోబర్ 29 న మొ%శి%తా తూఫాన్ వల్ల దెబ్బతిన్న పంటలను ఆదివారం జిల్లా వ్యవసాయ అధికారిని కూనమళ్ళ అనురాధ గట్టికల్, మైలారం, ఊకల్, కొండాపూర్, రాయిపర్తి రెవిన్యూ గ్రామాలలో పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు రైతులతో మాట్లాడుతూ రైతులు ఎవరు ఆధైర్యపడవద్దు అని కోరారు ముందుగా రైతులు పొలాల్లో నీటినిలువలు లేకుండా పాయలు చేసి బయటకు పంపాలన్ని ,కింద పడ్డ వరి ని కట్టలు చేసి కట్టుకోవాలని కోరారు. రంగు మారిన, మొలకాలు ఎత్తిన గింజల ను కూడా కొనుగోలు చేసేలా కొనుగోలు కేంద్రాలకు సూచనలు చేస్తామని అలాగే వరి కొనుగోలు కేంద్రాలలో వడ్ల కుప్పలు అరబోసి మొలకెత్తినవి ఏమైనా ఉంటే ఆ కుప్పలపై50గ్రాముల ఉప్పు ఒక్కలీటర్ నీటికి కలిపి పిచికారీ చేస్తే వడ్లు మొలక ఎత్తకుండా ఉంటాయి అని సూచనలు చెయ్యడం జరిగింది, కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి వీరభద్రం, ఏ ఈ ఓ లు రాజేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రాయపర్తి గురుకుల పాఠశాలలో జోనల్ లెవెల్ స్పోర్ట్స్ టోర్నమెంట్ : ప్రిన్సిపాల్ ఎస్ సరిత



రాయపర్తి నవంబర్ 2 ప్రజా జ్యోతి
వరంగల్ జిల్లా రాయపర్తి మండలం లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఈనెల 6 నుండి 8 వరకు జోనల్ లెవెల్ స్పోర్ట్స్ టోర్నమెంట్ జరగనున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఎస్ సరిత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్రీడా పోటీల్లో 14 స్కూల్స్ నుండి 1190 మంది స్టూడెంట్స్ ఈ స్పోర్ట్స్ మీట్లో పాల్గొననున్నారు. దీనిని జెడ్ ఓ విద్యా రాణి, డిసిఓ అపర్ణ ఈ జోనల్ కి కావాల్సిన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

# వర్షాల వల్ల పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం

**వ్యవసాయ అధికారులకు ఎమ్మెల్యే దొంతి ఆదేశాలు**

**మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి**

**నల్లబెల్లి/ నవంబర్ 2 (ప్రజా జ్యోతి):**



ఇటీవలి వర్షాల కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి హామీ ఇచ్చారు.ఆదివారం నల్లబెల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ, ఎమ్మెల్యే మాధవ రెడ్డి రైతుల పంట నష్టాలపై ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు.వర్షాల వల్ల దెబ్బతిన్న మొక్కజొన్న, వరి పంట పొలాలను వ్యవసాయ అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించి నివేదికలు సమర్పించాలని ఎమ్మెల్యే మాధవ రెడ్డి ఆదేశించినట్లు తెలిపారు. రాజకీయ భేదాభిప్రాయాలు పక్కనపెట్టి ప్రతి రైతుకు న్యాయం జరిగేలా నష్టపరిహారం అందించేందుకు కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇఫ్తార్ శేఖర్ గౌడ్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొమరారెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు ఏడాకుల సంపత్ రెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బొ సింగ్, బీసీ సెల్ మండల ఉపాధ్యక్షులు వైనాల పవన్, నందిగామ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు జంగిలి మోహన్, కాంగ్రెస్ నాయకుడు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన గంగం నర్సింహా రెడ్డి

**నర్మేట, నవంబర్ 2 (ప్రజా జ్యోతి):**



అమ్మాపురం గ్రామానికి చెందిన బైరగాని పార్వతమ్మ అనారోగ్యంతో బాధపడుతూ శనివారం రోజు మృతిచెందిన విషయం తెలిసిన వెంటనే జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గంగం నర్సింహా రెడ్డి వారి ఇంటికి వెళ్లి పార్థివ దేహానికి నివాళు లు అర్పించారు.ఈ సందర్భంగా గంగం నర్సింహా రెడ్డి మాట్లాడుతూ"పార్వతమ్మ మరణం కుటుంబానికి తీరని లోటు. పార్టీ తరఫున కుటుంబానికి పూర్తి స్థాయి అండగా నిలుస్తాం. ఎలాంటి అవసరం వచ్చినా మా వంతు సాయం అందిస్తాం" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బైరగాని సురేందర్ గౌడ్, బిర్రె భూపాల్ రెడ్డి, గంగం రాజిరెడ్డి, గంగం సుధాకర్ రెడ్డి, గంగం ప్రభాకర్ రెడ్డి, పెద్ద శ్రీనివాస్, భాస్కర్, రాజు, లక్ష్మయ్య, రాజుకుమార్, కనుక రాములు, కర్ణాకర్, వైద్యం భూమయ్య తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బల్దియాలో నేటి ప్రజావాణి రద్దు

## కమిషనర్ చాహాత్ బాజ్ పాయి



**వరంగల్ సిటీ, నవంబర్ 02(ప్రజాజ్యోతి):** బల్దియా ప్రధాన కార్యాలయంలో నేడు(సోమవారం) నిర్వహించే ప్రజావాణి(గ్రీవెన్స్) కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కమిషనర్ చాహాత్ బాజ్ పాయి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గ్రేటర్ వరంగల్ లో జలమయమైన ప్రాంతాల్లో శానిటేషన్, పునరుద్ధరణ, వాటిల్లిన నష్టం నమోదులో బల్దియా అధికారులు, సిబ్బంది నిమగ్నమై ఉన్నందున సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. ఇట్టి విషయాన్ని గమనించి గ్రేటర్ వరంగల్ నగర ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు బల్దియా కార్యాలయానికి రాకూడదని కమిషనర్ కోరారు.

# నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా ప్రతినిధి నవంబర్ 02 (ప్రజాజ్యోతి) : ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టరేట్ లో నేడు ( సోమవారం) జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో వివిధ శాఖల అధికారులు క్షేత్ర స్థాయి లో నష్ట ప్రభావం పై ప్రాథమిక అంచనా కోసం సర్వే చేస్తున్న కారణంగా ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. నేటి ప్రజావాణి రద్దు విషయాన్నీ జిల్లా ప్రజలు గమనించాలని కోరారు.

## వరి పొలంలో కొండచిలువ కలకలం

**పర్వతగిరి, నవంబర్ 02 (ప్రజాజ్యోతి)**



పర్వతగిరి మండలం ఏనుగల్ గ్రామంలో పులి ప్రవీణ్ (ఆర్వెస్టర్) వారికోత మిషన్ తో పొలంలో వరి కోపిస్తున్న సమయంలో మిషన్ ఆపరేటర్ పొలంలో కొండచిలువ పామును గుర్తించి రైతులకు తెలిపారు. వెంటనే రైతులందరూ కలిపి కర్రల సహాయంతో కొండచిలువ పాములు చంపేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇళ్లకు ఆనుకొని వరి పొలాలు ఉండటం ఆ పొలాల్లోకి కొండచిలువ పాము రావటంతో గ్రామస్తులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యామని వెంటనే అధికారులు స్పందించి గ్రామాల్లో తిరుగుతున్నటువంటి కొండచిలువ పాముల నుండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చూడాలని కోరారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో పాడి గేదె మృతి

**పర్వతగిరి, నవంబర్ 02 (ప్రజాజ్యోతి)**



వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం దౌలత్ నగర్ గ్రామం కత్తుల వెంకటేశ్వర్లు తండ్రి కట్టయ్య కు సంబంధించిన పాలిచ్చే గేదెను రోజులాగే మేత కోసం వ్యవసాయ భూమి దగ్గరకు తీసుకెళ్లారు. మొంత తుఫాన్ కారణంగా ఈదురు గాలులకు తెగిపడిన కరెంటు తీగలను నేటికి విద్యుత్ అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. దింతో మేతకు వెళ్లిన గేదె కిందపడిపోయిన కరెంటు తీగలకు తాకి మృతి చెందిందని బాధితుడు కత్తుల వెంకటేశ్వర్లు తెలిపారు. మృతి చెందిన గేదె దాదాపు లక్ష 20 వేల విలువగలదాని ఉదయం 5 లిటర్లు సాయంత్రం 5 లీటర్ల పాలిచ్చే ఏది మృతి చెందడంతో ఉపాధి కూలిపోయామని అన్నారు. వెంటనే విద్యుత్ అధికారులు చర్యలు తీసుకొని మాకు తగిన న్యాయం చేయాలని వేడుకున్నారు

# నెక్కొండ కాటన్ మిల్లుకు అనుమానాస్పద అనుమతులు,రైతులకు మళ్లీ అన్యాయమేనా..

**నెక్కొండ నవంబర్ 02(ప్రజాజ్యోతి)**



పత్తి కొనుగోలు కేంద్రాలు, జిన్నింగ్ మిల్లుల వద్ద పత్తి రైతులు ఎదుర్కొంటున్న కష్టాలు తీరకముందే, నెక్కొండలోని భవాని కాటన్ మిల్లుకు సంబంధించి అధికారులు తీసుకున్న నిర్ణయం తీవ్ర వివాదానికి దారితీసింది. సరైన రోడ్డు మార్గం, కనీస సదుపాయాలు లేని ఈ మిల్లుకు ఏకంగా విద్యుత్ సరఫరాకు అనుమతి ఇవ్వడం వెనుక భారీగా ముడుపులు చేతులు మారాయని రైతు నాయకులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. రైతు సంఘాల ఆరోపణల ప్రకారం, మిల్లు యజమాన్యం నుంచి ముడుపులు స్వీకరించిన అధికారులు, క్షేత్రస్థాయి పరిశీలన చేయకుండానే అనుమతి మంజూరు చేశారు. మిల్లుకు చేరుకునే దారి అత్యంత అధ్వాన్నంగా, పూర్తిగా బురదమయంగా ఉండటం ప్రధాన ఆందోళన. పత్తి లోడ్‌తో వచ్చే బండ్లు ఈ బురదలో ఇరుక్కుపోయి, పత్తికి బురద అంటుకునే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ బురదను కారణంగా చూపి, మిల్లు యాజమాన్యం తమ పత్తిని నాణ్యత లేనిదిగా ముద్రవేసి, తక్కువ ధర చెల్లించి దోపిడీకి పాల్పడే అవకాశం ఉందని వారు భయం వ్యక్తం చేస్తున్నారు. గతంలో నాణ్యత, తేమ శాతం పేరిట జరిగిన మోసాలే మళ్లీ పునరావృతమవుతాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా, మిల్లు వద్ద రైతులకు అత్యవసరం అయిన తాగునీరు, విశ్రాంతి గదులు వంటి కనీస సదుపాయాలు కూడా లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొనుగోలు ప్రక్రియ కోసం రోజుల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితుల్లో ఈ వసతుల లేమి పట్ల అన్నదాతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తక్షణమే జోక్యం చేసుకుని, ముడుపుల ప్రభావంతో ఇచ్చిన ఈ అనుమతిని వెంటనే రద్దు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. భవాని కాటన్ మిల్లు యజమాన్యంతో మాట్లాడి, యుద్ధ ప్రాతిపదికన సరైన రోడ్డు మార్గం వేయించి, అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. "అధికారులు నిర్లక్ష్యం వహిస్తే, ఈ సమస్య ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకతను పెంచుతుంది. తమ డిమాండ్లు నెరవేర్చకపోతే, కొనుగోలు కేంద్రాల వద్ద ఆందోళన కార్యక్రమాలు చేపడతాం," అని రైతులు హెచ్చరించారు.

## నియోజకవర్గ ఆర్ఎంపి, పిఎంపి సంఘం అధ్యక్షులు గా లొంక మల్లేశం

**పాలకుర్తి నవంబర్ 02/ ప్రజా జ్యోతి**



తెలంగాణ రాష్ట్ర ఆర్ ఎం పి, పి ఎం పి సంక్షేమ సంఘం నియోజకవర్గ స్థాయి సమావేశం ప్రగతి విద్యాలయం లో ఆదివారం రాష్ట్ర ఉపాధ్యక్షులు పెండుట వెంకటాచారి, మహబూబా బాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నపురం వెంకన్న ఆధ్వర్యం లో నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో నియోజకవర్గ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగినది. నియోజకవర్గ అధ్యక్షులుగా లొంక మల్లేశం, ఉపాధ్యక్షులు గా అన్నం వెంకన్న, గద్దం రాజామల్లు, ఎస్ కే సలీమ్, కార్యదర్శి కొంగ సతీష్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ భీమయ్య, సహాయ కార్యదర్శిగా విజయ కుమార్, కోశాధికారిగా ఎండి నాహిమ్, అధికార ప్రతినిధిగా సోమేశ్వర రావు, కార్యవర్గ సలహా దారులు గా దండు రమేష్, గరిగంటి ప్రభాకర్, వెంకన్న, రాంచందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## జఫర్ గడ్ మండలము లోని వివిధ గ్రామాలలో ఐకేపి సెంటర్ లు ప్రారంభం

**ప్రజా జ్యోతి జఫర్ గడ్ నవంబర్ 02**



స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ %మీ్మాా% శ్రీ కడియం శ్రీహరి ఆదేశాల మేరకు జఫర్గడ్ మండలములోని వివిధ గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో %రాజ% ఓబులాపురం, తీగారం, సూరారం, హిమ్మత్ నగర్, తిమ్మాపూర్, తమ్మడపల్లి జీ, జఫర్ గడ్, తిడుగు, కూనూర్, రఘునాధపల్లి, ఉప్పుగల్ గ్రామా లలో వర్షాకాలం ( ఖరీఫ్)వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలని ప్రారంభించిన జఫర్గడ్%ాాజూ% చైర్మన్ తీగల కరుణాకర్ రావు స్టేషన్ ఘనపూర్ %ావీజ% చైర్మన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి %డావీజ% వైస్ చైర్మన్%డ% మండల పార్టీ అధ్యక్షుడు నూకల ఐలయ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల ప్రజా ప్రతినిధులు మంచాల ఎల్లయ్య,పెండ్లి స్వామి, గుజ్జరీ రాజు, మారపెల్లి ప్రభాకర్,మాజీ జడ్పీటీసీ ఇల్లందుల ప్రవంతిశ్రీనివాస్, మొగిలి పాక నర్సింగం, చిటిమల్ల కృష్ణ మూర్తి, ఎడ్ల వెంకట స్వామి, పాక్స్ డైరెక్టర్లు,%ావీజ% డైరెక్టర్లు ఇల్లందుల బాబు, %వీాా%, రాజేష్ రెడ్డి, %పీాజూ% రాజేందర్ రెడ్డి, ఏపి యం కాదారి కుమారస్వామి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ బల రాములు %పీాా ాాజూ%లు గ్రామ ప్రజలు,నాయకులు, రైతులు,%రాజ% ఇన్చార్జులు, %ాాజూ% సిబ్బంది తదితరులు పాల్గొని విజయవంతం చేశారని నిర్వాకులు తెలిపారు.

# పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారిని

**ప్రజా జ్యోతి జఫర్ గడ్ నవంబర్ 01**



జఫర్ గడ్ మండలం లోని సాగరం, మరియు తిడుగు గ్రామాల లోని రైతు తీగల శ్రీనివాస్ యొక్క వరి, ప్రత్తి మరియు మొక్కజొన్న పంటలను జనగామ జిల్లా వ్యవసాయ అధికారిని అంబికా సోని సందర్శించడం జరిగింది. పంట నష్టం ప్రక్రియలో నమోదు చేయడం జరుగుతుందని రైతుకి తెలియచేయడం జరిగింది. తిడుగు గ్రామంలోని రైతు కదారి సమ్మయ్య తను సాగుచేసిన వరి మరియు సోయాబీన్ పంట ను కోత కోసిన తర్వాత ఆరబెట్టి న ప్రదేశాన్ని సందర్శించి వర్షం కారణంగా అధిక నీటి ఉధృతికి కొట్టుపోయిన సోయాబీన్ ఈ మరియు వరి పంట బస్తాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మరియు రిపోర్ట్ ఉన్నతాధికారులకు పంపిస్తామని రైతులకు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో స్టేషన్ ఘనపూర్ అదనపు వ్యవసాయ అధికారి వసంత సుగుణ మరియు జఫర్ గడ్ మండల్ వ్యవసాయాధికారి చంద్రన్ కుమార్, ఏయివోలు ప్రశాంత్, రవి సాగరం, తిడుగు రైతులు పాల్గొన్నారు.